క్లుప్తంగా

క్రిస్మస్ శుభాకాంక్షలు


జగదీష్ రెడ్డి

సూర్యాపేటటౌన్ : జిల్లా ప్రజలందరికీ, క్రైస్తవులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, సామరస్యానికి ప్రతీక క్రిస్మస్ అని తెలిపారు. క్రీస్తు బోధనలు మానవాళికి ఆచరణీయమని, ఏసు ప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఆయన బోధనల ద్వారా మానవాళి సన్మార్గం వైపు నడవాలన్నారు. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమా, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలన్నారు. ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు ప్రజలకు ఉండాలని ఆకాంక్షించారు. ప్రశాంతవాతావరణంలో పండుగ జరుపుకోవాలని కోరారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులను ఆదుకోవాలి

సూర్యాపేటటౌన్ : సమగ్ర శిక్షా ఉద్యోగులను ఆదుకోవాలని బీసీ విద్యార్థి సంఘం నాయకుడు వీరబోయిన లింగయ్య యాదవ్ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కొద్దిరోజుల నుంచి ఉద్యోగులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం వారిని ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలి


తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తిరుమలగిరి : తిరుమలగిరిలో ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని బస్ డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ, కౌన్సిలర్లకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశంలో బస్ డిపో నిర్మాణం కోసం ఏకగ్రీవంగా తీర్మానించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడెం లింగయ్య, వై.నరేష్, బత్తుల శ్రీను, సరిత, శ్రీలత, రేణుక, ఎస్‌కే. పాషా, వేల్పుల లింగయ్య, భిక్షం, యాకయ్య, కె.సోమయ్య, మల్లేష్, యాకూబ్‌నాయక్ పాల్గొన్నారు.

ఇసుక కోసం దరఖాస్తు చేసుకోవాలి

తిరుమలగిరి : ఇసుక కావాల్సిన ఇంటి యజమానులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఇసుక–మన వాహనం పథకం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తిరుమలగిరి తహసీల్దార్ హరిప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. నందాపురం ఇసుక రీచ్ నుంచి ఇసుక తీయడానికి పర్మిషన్ ఇచ్చినట్లు తెలిపారు. ఇసుక కావాల్సిన వారు ఆన్‌లైన్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని కోరారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు


నృత్యం చేస్తున్న చిన్నారులు

అర్వపల్లి : అర్వపల్లిలోని మాంటిస్సోరి పాఠశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న పాఠశాల వార్షిక క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు మంగళవారం ముగిశాయి. విద్యార్థుల నృత్య ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మాంటిస్సోరి పాఠశాల కరెస్పాండెంట్ విపిన్‌కుమార్, పాఠశాల ఇన్‌చార్జ్ గిరిజ, ఉపాధ్యాయులు అమర్, చంద్రశేఖర్, రమ, నిఖిత, రజిత, దేవేంద్ర, మమత, ఉమ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాత సిబ్బందినే కొనసాగించాలి

నడిగూడెం : నాగార్జునసాగర్ ఎడమ కాల్వపై ఉన్న ఎత్తిపోతల పథకాల్లో గతంలో పని చేసిన సిబ్బందినే కొనసాగించాలని బీఆర్‌ఎస్ జిల్లా సమన్వయ కమిటీ సభ్యుడు అనంతుల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎత్తిపోతల పథకాలపై గత 30 సంవత్సరాలుగా పని చేస్తున్న సిబ్బందికే ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. వేతనాలు ఇవ్వకున్నా భవిష్యత్ ఉంటుందనే ఆశతో ఏళ్ల తరబడి ఎత్తిపోతల పథకాలపై పనిచేశారన్నారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు భోనగిరి ఉపేందర్, కాసాని ఉపేందర్, బొల్లం శ్రీను, మేకల గంగరాజు, గుండు శ్రీను, షేక్.జలీల్, బడేసాహెబ్, దున్న రవి, తంగెళ్ల లింగయ్య, శ్రీరాముల శేషు, బడుగుల వెంకటేష్, గంటెపంగు వీరబాబు, దున్నా సురేష్, వీరస్వామి, బీరవల్లి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్మించారు.. నిర్వహణ మరిచారు

- సూర్యాపేట–జనగామ హైవేపై రూ.1.50కోట్లతో షెల్టర్ల ఏర్పాటు
- నిర్వహణ లేకపోవడంతో ఆరేళ్లలోనే శిథిలం
- మరమ్మతు చేసి వినియోగంలోకి తేవాలని ప్రయాణికుల వినతి


రామన్నగూడెంలో శిథిలమైన బస్ షెల్టర్


పర్సాయపల్లిలో ధ్వంసమైన రేకులు

అర్వపల్లి : సూర్యాపేట–జనగామ 365బీ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రోడ్డు వెంట నిర్మించిన బస్‌షెల్టర్‌లు ధ్వంసమైపోయాయి. ఈ షెల్టర్ల నిర్మాణంలో నాణ్యత లోపించి ఎక్కడికక్కడ తుప్పుపట్టాయి. చాలా చోట్ల షెల్టర్ల రేకులు ఊడిపోయాయి. ప్రస్తుతం షెల్టర్లు ప్రయాణికులు కూర్చో లేని విధంగా తయారయ్యాయి.

ప్రయాణికులకు పనికిరాకుండా..

సూర్యాపేట–జనగామ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సూర్యాపేట నుంచి తిరుమలగిరి వరకు 45 కిలోమీటర్ల పొడవునా 25 వరకు బస్‌షెల్టర్‌లను హైవే వెంట గ్రామాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించారు. ఇందుకోసం సుమారు రూ. 1.50కోట్లు ఖర్చు చేశారు. 2018లో ఈ బస్‌షెల్టర్‌ల నిర్మాణం జరిగింది. జాతీయ రహదారి విస్తరణ చేపట్టిన కేపీసీ కంపెనీ వారే బస్ షెల్టర్లనూ నిర్మించారు. కానీ తర్వాత వాటి నిర్వహణను వదిలేశారు. ప్రస్తుతం ఆ కంపెనీ ఐదేళ్ల కాంట్రాక్ట్ కూడా పూర్తయింది. పాడైన బస్‌షెల్టర్‌లను వెంటనే మరమ్మతు చేయించి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

రెండు బస్‌షెల్టర్‌లు పాడయ్యాయి



సూర్యాపేట–జనగామ హైవేపై రామన్నగూడెం వద్ద రోడ్డుకు ఇరువైపులా రెండు బస్‌షెల్టర్లు నిర్మించారు. ఒక బస్‌షెల్టర్ పూర్తిగా ఓ వైపు ఒరిగిపోయి పాడయిపోయింది. మరోటి తుప్పు పట్టి పోయింది.

– వజ్జె సాయి, రామన్నగూడెం

ఉపయోగించలేని విధంగా మారాయి



365బీ హైవేపై నిర్మించిన బస్‌షెల్టర్ల పనుల్లో నాణ్యత లోపించి పాడయ్యాయి. ఇవి నిర్మించినప్పటి నుంచి నాణ్యతలోపంతో ప్రయాణికులు వినియోగించుకోలేని పరిస్థితి. హైవే అధికారులు వీటి స్థానాల్లో కొత్త బస్‌షెల్టర్లు నిర్మించాలి.

– వజ్జె శ్రీనివాస్, సీపీఎం నాయకుడు

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి


ప్లకార్డులను ప్రదర్శిస్తున్న పూర్వ మిత్ర మండలి సంఘం నాయకులు

సూర్యాపేట : ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలల్లో జరుగుతున్న వరుస ఘటనల బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట పూర్వ మిత్ర మండలి సంఘం నాయకులు కోరారు. మంగళవారం సంఘం కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించి మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మైనారిటీ గురుకుల పాఠశాలలో మృతి చెందిన విద్యార్థినికి మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఇటీవల జగిత్యాల జిల్లాలో పాముకాటుకు గురైన విద్యార్థి ఓంకార్, సంస్థాన్ నారాయణపురం సర్వేల్ గురుకులంలో రాగి జావ కాళ్లమీద పడి తీవ్రగాయాలైన విద్యార్థి శివరాత్రి సామేల్ కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేశారు. ఇవి గురుకులాలా లేక నరకకూపాలా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బయ్యా మల్లికార్జున్, ఉపాధ్యక్షుడు నల్లపాటి అప్పారావు, కార్యదర్శులు గీసా రాంచందర్, తన్నీరు యాదగిరి, మాదంశెట్టి నాగేశ్వరరావు, గుండ్ల కొమురయ్య, పిండిగ ఆరోన్, కొలిశెట్టి యాదగిరి రావు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా జరిపే పండుగ క్రిస్మస్


సెంటినరీ బాప్టిస్టు చర్చిలో పాస్టర్‌కు కేక్ తినిపిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి


సెంటినరీ బాప్టిస్టు చర్చిలో నృత్య ప్రదర్శన..

సూర్యాపేట : ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని 35వ వార్డు కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య కరుణాకర్ ఆధ్వర్యంలో సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. భారీ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏసుక్రీస్తు కృపతో అందరికీ మంచి జరగాలని, ప్రజలంతా శాంతి మతసామరస్యంతో ఆనందంగా ఉండాలని కోరారు. సెంటినరీ బాప్టిస్ట్ చర్చి అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎం.ప్రభుదాస్, చర్చి కమిటీ అధ్యక్షుడు జాన్ సుమిత్ర, మర్రి నెహెమ్యా, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, కౌన్సిలర్ షఫీ ఉల్లా, ఫారూక్, నిమ్మల వెంకన్న, బైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్ పాల్గొన్నారు.

జయ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని జయ పాఠశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మేరీమాత, దేవదూతలు, గొర్రెల కాపరులు, శాంతాక్లాజ్ తాతయ్యల వేషధారణలతో అలరించారు. యేసు పుట్టుకను తెలిపే నాటకాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, తదితరులు పాల్గొన్నారు.


సూర్యాపేటటౌన్ : సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తా


తిరుమలగిరి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్


అర్వపల్లి: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తానని తుంగతుర్తి శాసన సభ్యుడు సామేల్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటీలో పచ్చదనం, పారిశుద్ధ్యం నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నుంచి అధిక నిధులు వచ్చే విధంగా చూస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని, డీజిల్‌కు డబ్బులు లేక చెత్త వాహనాలు సరిగా రావడం లేదని తెలిపారు. ఇసుక లభ్యం కాకపోవడంతో ఇంటి నిర్మాణాలు ఆగి పోతున్నాయని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. మున్సిపాలిటీలో పని చేసే సిబ్బందికి పెంచిన జీతాలు వెంటనే ఇవ్వాలని అన్నారు. కౌన్సిలర్లకు రావాల్సిన జీతాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, కమిషనర్ వెంకట మణికరన్, తహసీల్దార్ హరిప్రసాద్, వైద్యాధికారిని వందన, మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి అండగా..

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రింగు బాలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మంగళవారం మృతుడి కుటుంబాన్ని ఎమ్మెల్యే సామేల్ పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. బాలయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుంకరి జనార్దన్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, దాసరి సోమయ్య, మాజీ జెడ్పీటీసీ కె.అవిలయ్య, నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, బైరబోయిన మహరాజు, సైదులు, మాదగాని విక్రం, అలువాల వెంకటస్వామి, కుంకుడుపాల రవి, జలేంధర్, యాగయ్య, సైదుల కిరణ్, నిమ్మల నిరంజన్, దిర్శనపు కృష్ణమూర్తి, రింగు సత్యం, భీముడు, మల్లయ్య, శేఖర్, రమేష్, శ్రీకాంత్, సర్దార్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలపై సీపీఎం నాయకుల నిరసన

కోదాడరూరల్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు మెదరమెట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం కోదాడ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. దేశానికి రాజ్యాంగాన్ని అందించిన భారతరత్న అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముత్యాలు, దాసరి శ్రీనివాస్, ఏసోబు, ఏడుకొండలు, వెంకన్న, ఉపేందర్ పాల్గొన్నారు.

'రైతు భరోసా' విడుదల చేయాలి

నడిగూడెం : రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రబీ సీజన్ పనులు ఇప్పటికే మొదలయ్యాయని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులకు పెట్టుబడి సాయం అందించి ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఎస్‌కె.లతీఫ్, ఏనుగుల వీరాంజనేయులు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కొరట్ల వెంకటేశ్వర్లు, బీరవల్లి సుధాకర్‌రెడ్డి, కాసాని కిషోర్, సంపత్, పిచ్చయ్య, మల్లెల వెంకన్న, కేశగాని భద్రయ్య, మాతంగి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత ఉంటేనే ఆశించిన ధర పొందొచ్చు


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నిర్వాహకులు

సూర్యాపేట : కందుల్లో నాణ్యత ఉంటేనే ఆశించిన ధర పొందవచ్చని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో తెలంగాణ నాఫెడ్, మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో సూర్యాపేట పీఏసీఎస్ ద్వారా కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కందుల్లో తాలు, కల్తీ గింజలు, పొట్టు ఇతర పదార్థాలు లేకుండా శుభ్రపరిచి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. కందులు అమ్మే రైతులు ధ్రువీకరణ పత్రాలు, పట్టా దారు పాస్ బుక్ జిరాక్స్, బ్యాంకు ఖాతా బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఏఈఓ ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఖాసీం, వీరస్వామి, దేవేందర్, సంఘం సీఈఓ శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం బలోపేతానికి కృషి


మాట్లాడుతున్న పద్మశాలి సంఘం నాయకులు

సూర్యాపేట : పద్మశాలి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె. మురళి పేర్కొన్నారు. సూర్యాపేట పట్టణం 44వ వార్డులోని మిట్టకోల సతీష్ భవన్‌లో తెలంగాణ పద్మశాలి సంఘం జిల్లా కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. పద్మశాలీల సమస్యలపై పోరాడుతానని తెలిపారు. అనంతరం సంఘం ముఖ్య నాయకులు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బొడ్డు గోవింద రావు, పట్టణ అధ్యక్షుడు మిట్టకోళ్ల సతీష్, మహిళా అధ్యక్షురాలు నక్క రమాదేవి, ఉపాధ్యక్షుడు కోట వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఏలే ప్రభాకర్, కోశాధికారి మిట్టకోళ్ల మధు, ఎలగందుల శ్రీనివాస్, రవి, యువజన అధ్యక్షుడు సిలువేరు సతీష్, వరకాల శ్రీనివాస్, కొండలరావు, చందా హేమలత, కోట నవీన్, కోట ప్రవీణ్, ఏలే వెంకన్న పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన


అర్వపల్లి : సర్వేను పరిశీలిస్తున్న ఎంపీఓ


నాగారం : సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

అర్వపల్లి : మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెం, అర్వపల్లి, రామన్నగూడెంతో పాటు వివిధ గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను మంగళవారం ఎంపీఓ టి.గోపి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దరఖాస్తుదారులు ఎన్యుమరేటర్లకు సహకరించి తమ కుటుంబ వివరాలను అందజేయాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి సర్వేచేసి వివరాలను ఇందిరమ్మయాప్‌లో నమోదు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు నెహ్రూనాయక్, నవీన్‌రెడ్డి, దస్తగిరి, మాగి నాగయ్య, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

నాగారం : ఈటూరు, ఫణిగిరి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను మంగళవారం ఎంపీడీఓ మారయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలను సేకరించి ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి.సతీష్‌యాదవ్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, టి.సురేష్, రామ్‌నరేష్ పాల్గొన్నారు.

భగవద్గీత పుస్తకాలు అందజేత


తుంగతుర్తిలోని రామాలయంలో భగవద్గీత పుస్తకాలను అందజేస్తున్న దస్తగిరి

తుంగతుర్తి : తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీపట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో మండల కేంద్రానికి చెందిన ముస్లిం షేక్.దస్తగిరి హిందువుల పవిత్ర గ్రంథమైన భగవద్గీత పుస్తకాలను మంగళవారం అయ్యప్ప, గోవింద మాలధారణ స్వాములకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని మతాలు సమానమే అనే భావనతో భగవద్గీత పుస్తకాలను అందజేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పరమత సహనాన్ని పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కాటూరి రామాచార్యులు, స్వాములు పెద్ద అజయ్, నరేందర్, నాగరాజు, రవి, శ్రీను, కాశీ, మహేష పాల్గొన్నారు.

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

- సరైన వసతులు లేకపోవడంతో ఆసక్తి చూపని క్రీడాకారులు
- కొన్ని గ్రామాల్లో అసంపూర్తిగా నిర్మాణాలు


తుంగతుర్తి : కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం


అర్వపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణం

తుంగతుర్తి : గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో లక్షల రూపాయలు వెచ్చించి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. ఈ క్రీడా ప్రాంగణాలను పాఠశాలల్లో, ఐకేపీ కేంద్రాల్లో, శ్మశాన వాటికల వద్ద, పల్లె ప్రకృతి వనాల వద్ద, మరికొన్నిచోట్ల ఊరికి దూరంగా ఏర్పాటు చేయడంతో గ్రామీణ క్రీడాకారులు ఆడుకోవడానికి ఆసక్తి చూపించడం లేదు. తుంగతుర్తి మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేశారు. అలాగే ఈ క్రీడా ప్రాంగణాల్లో క్రీడాకారులు ఆటలు ఆడేందుకు క్రీడా సామగ్రిని కూడా ప్రభుత్వం అందజేసింది. కానీ క్రీడా సామగ్రిని నాటి ప్రజాప్రతినిధులు, అధికారులు క్రీడాకారులకు ఇవ్వకుండా గ్రామ పంచాయతీల్లోనే ఉంచడంతో క్రీడా సామగ్రి నిరుపయోగంగా మారింది. ఈ క్రీడా ప్రాంగణాలకు ఎలాంటి ప్రహరీలు కూడా నిర్మించలేదు. కేవలం స్థలంలో నేమ్‌బోర్డు మాత్రమే ఏర్పాటు చేసి వదిలేశారు. ప్రస్తుతం క్రీడామైదానాల ఆవరణలో పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. ఇప్పటివరకు మండలంలోని క్రీడా ప్రాంగణాల్లో గ్రామీణ యువత ఆటలు ఆడిన దాఖలాలు లేవు.

స్థలాల కొరత, అసంపూర్తి పనులు..

తుంగతుర్తి మండలంలోని ధరావత్‌తండా, రావులపల్లి ఎక్స్‌రోడ్డు తండాల్లో స్థలం కొరత కారణంగా క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయలేదు. తుంగతుర్తిలో క్రీడా ప్రాంగణం నిర్మాణాన్ని పూర్తి చేయకుండానే వదిలేశారు. మరికొన్ని చోట్ల క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేసినా ఆట స్థలం క్రీడలకు అనువుగా లేకపోవడంతో క్రీడాకారులు వెళ్లడం లేదు. ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలో అత్యధిక మంది విద్యార్థులు విద్యనభ్యసించే అర్వపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటుచేసిన క్రీడాప్రాంగణం కేవలం బోర్డుకే పరిమితమైంది. పాఠశాలలో సుమారు రెండెకరాల వరకు ఖాళీ స్థలం ఉండగా అందులో కొంత స్థలం నందు క్రీడా ప్రాంగణం కోసం మట్టిపోసి చదును చేయించారు. ప్రాంగణంలో కేవలం వాలీబాల్ కోర్టును మాత్రమే నిర్మించారు. మిగిలిన ఏ కోర్టులు కూడా ఇంత వరకు ఏర్పాటు కాలేదు. అలాగే ఎలాంటి క్రీడా పరికరాలు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో విద్యార్థులు క్రీడలకు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంది.

వర్షపు నీరు, జమ్మితో నిండిన పాఠశాల ఆవరణ..

అర్వపల్లిలోని పాఠశాల ఆవరణలో క్రీడా మైదానానికి సరిపోను స్థలం ఉన్నప్పటికీ దానిని వాడుకలోకి తేవడంలేదు. ఈ స్థలం వర్షపు నీరు, జమ్మితో నిండి ఉంది. కొద్ది స్థలంలో మాత్రమే వాలీబాల్ కోర్టు ఏర్పాటు చేశారు. పిల్లలు ఈ ఒక్క ఆట మాత్రమే ఆడుకోవాల్సి వస్తుంది. పాఠశాలలో పీడీ ఉన్నా విద్యార్థులు ఆటలు ఆడుకోలేని పరిస్థితి నెలకొంది.

వినియోగంలోకి తేవాలి



గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులు క్రీడల్లో రాణించేందుకు గత ప్రభుత్వం లక్షల రూపాయలను వెచ్చించి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. కానీ క్రీడా ప్రాంగణాలను అనువైన స్థలాల్లో ఏర్పాటు చేయకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు క్రీడా ప్రాంగణాలలో సౌకర్యాలు కల్పించి అందుబాటులోకి తేవాలి.

– బుర్ర శ్రీనివాస్, అన్నారం గ్రామస్తుడు

బిల్లులు రాకపోవడంతో ఇబ్బందులు



నేను సర్పంచ్‌గా ఉన్నప్పుడు క్రీడాప్రాంగణం మంజూరైంది. అయితే అర్వపల్లి పాఠశాలలోని కొంత స్థలంలో చదును చేయించి మట్టి పోయించి బాగుచేయించాను. వాలీబాల్ కోర్టు, క్రీడాప్రాంగణం బోర్డు ఏర్పాటు చేశాం. కానీ బిల్లులు రాకపోవడంతో అన్ని పనులు పూర్తి చేయించలేకపోయాం.

– బైరబోయిన సునీత, మాజీ సర్పంచ్, అర్వపల్లి

తహసీల్దార్ ఎదుట సారా విక్రయదారుల బైండోవర్

మద్దిరాల : అక్రమంగా సారా విక్రయిస్తూ పట్టుబడిన మండల కేంద్రానికి చెందిన చిలకమ్మ, ముకుందాపురం గ్రామానికి చెందిన ఎల్లమ్మలను మంగళవారం ఎక్సైజ్ అధికారులు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అమీన్ సింగ్ మాట్లాడారు. మరోసారి సారా అమ్మినట్లయితే రూ.లక్ష జరిమానాతోపాటు కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బిషప్‌కు సన్మానం

అర్వపల్లి : క్రిస్టియన్ లీడర్స్ కన్సోడియం జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తెలంగాణ మోడరేటర్ బిషప్ సింగంను మంగళవారం రామన్నగూడెం చర్చిలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ కేలోతు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు దామోదర్‌పాల్, ఏలియా పాల్గొన్నారు.

ఆలయాల్లో వైభవంగా ధనుర్మాస పూజలు


అర్వపల్లి : మంగళహారతులతో భక్తులు


తుంగతుర్తి : రామాలయంలో పూజలు..

తుంగతుర్తి : ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాదేవికి మంగళహారతులతో పూజలు చేశారు. తీర్థ ప్రసాదాల వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పూజారి కాటూరి రామాచార్యులు పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా మంగళవారం 9వరోజు 9వ పాశురాన్ని అర్చకులు పఠించారు. అలాగే మహిళలు స్వామి గీతాలు ఆలపించారు. కాగా సూర్యోదయానికి ముందే స్వామికి నివేదన జరిపారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి కుంకుమపూజ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, భక్తులు గుడిపల్లి సులోచన, అనంత రాములు, శిగ రవి, పున్న హరిప్రసాద్, సదాలక్ష్మి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.